క్లుప్తంగా

పనితీరు మార్చుకోకపోతే చర్యలు

సైదాపురం: ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న సిబ్బంది పనితీరు మార్చుకోకపోవతే చర్యలు తప్పవని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ హెచ్చరించారు. ఆయన సోమవారం ఉపాధి సిబ్బందితో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీల్లో అవసరమైన పనులను గుర్తించి గ్రామ సభల్లో తీర్మానం చేసి ఎస్టిమేషన్లు తయారు చేయాలన్నారు. అనంతరం వాటిని సంబంధిత అధికారులకు సమర్పించాలని పేర్కొన్నారు. కొందరు సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. వెంటనే ఎస్టిమేషన్లను సకాలంలో తయారు చేయాలని ఆదేశించారు.

10న వేనాడు దర్గా గంధ మహోత్సవం

తడ: వేనాడులో ఉన్న బాబా హజరత్ షేక్ దావూద్ షా వల్లీ అల్లాహ్ (కరమతుల్లా) 29వ గంధ మహోత్సవం ఈ నెల 10వ తేదీన నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 4న దర్గా వద్ద (నిషాన్) జెండా స్థాపన చేస్తామని పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న బాబా దర్గా 144 అడుగుల పొడవుతో ఆసియాలోనే పెద్దది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండడంతో సూళ్లూరుపేటకు చెందిన ముజావర్ ముష్టియార్ ఏర్పాట్లు చేస్తున్నారు.

తాగునీటి నాణ్యత పరిశీలన

దక్కిలి: మండలంలోని వడ్ల మోపూరులో ఉన్న మంచినీటి ట్యాంక్ నుంచి సరఫరా అవుతున్న నీటిని సోమవారం జలజీవన్ మిషన్ ప్రతినిధి టి.గోవిందయ్య పరిశీలించారు. ఆర్‌డబ్ల్యూస్ ఏఈఈ టి.నాగరాజు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్‌ల నీటి నాణ్యతను పరీక్షిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులి రమాదేవి, పంచాయతీ కార్యదర్శి ఆర్ముగం, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రసన్నకుమార్, ఎంఎల్‌హెచ్‌పీవో యశస్విని పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ



గూడూరు రూరల్ : స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొణకా దేవసేనమ్మ పుట్టిన రోజును పురస్కరించుకుని సోమవారం ఏరియా ఆస్పత్రిలో మాజీ కౌన్సిలర్ షంషీర్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా గమ్మళ్లపాలెంలోని మై ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరాశ్రయుల కేంద్రంలో అన్నదానం, ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే దేవసేనమ్మ నివాసం వద్ద ఆమె అభిమానులు కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. ఇమ్రాన్, కబీర్, అఫ్జల్, అర్షద్, షోహెల్ తదితరులు పాల్గొన్నారు.

యువకుల రక్తదానం



రాపూరు: రక్తదానం ప్రాణదానంతో సమానమని రాపూరు ప్రభుత్వ వైద్యశాల వైద్యులు నర్మదాదేవి, రేష్మ, నజ్మ తెలిపారు. వారు మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో అవసరమైన వారికోసం రక్తం సేకరిస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా వైద్యశాలలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించామన్నారు. 18 మంది రక్తం దానం చేశారని పేర్కొన్నారు. వారికి సర్టిఫికెట్లు అందజేశామని వివరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వరరావు, ఆర్ఎంపీ కందుకూరు మస్తాన్‌బాబు తదితరుల పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల వితరణ



నాయుడుపేట టౌన్: స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఉన్న మేరీ వృద్ధాశ్రమానికి సోమవారం మొండెం బాబు తదితరులు నిత్యావసర సరుకులు వితరణ చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఆశ్రమంలో గదికి స్లాబ్ నిర్మాణానికి సాయం అందజేస్తామని పేర్కొన్నారు. బల్లి ముత్యాలయ్య, ఎం.శ్రీనివాసులు, కే సుబ్రమణ్యం, శ్రీహరి బాబు, పి.శ్రీనివాసులు, సాయిఉజ్వల ఆశ్రమ నిర్వాహకులు సునీత, బెన్నీ పాల్గొన్నారు.

వీల్ చైర్ అందజేత



గూడూరు రూరల్ : మండలంలోని సంతదాసుపల్లికి చెందిన దివ్యాంగుడికి సోమవారం రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు వీల్ చైర్ అందజేశారు. బైనబోయిన వెంకటరమణయ్య, జ్యోతి దంపతుల కుమారుడు సుదీర్ నడవలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యాడు. అప్పుడప్పుడూ బయట తిప్పేందుకు వీల్ చైర్ కోసం ట్రస్టు ప్రతినిధులను సంప్రదించారు. ఈ క్రమంలో ట్రస్టు నిర్వాహకులు వీల్ చైర్ అందజేశారు. రాజనేని రామానాయుడు, ట్రస్టు ప్రతినిధి బాబు, పేపళ్ల అమరయ్య నాయుడు పాల్గొన్నారు.

దొరవారిసత్రం : వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు



కోట: కోట క్రాస్ రోడ్డులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చిల్లకూరు : చిట్టమూరులో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



దక్కిలిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



మరపురాని మహానేత వైఎస్సార్

పేదల సంక్షేమానికి చిరునామా దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి. పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీని అమలుచేశారు. పేదలు ఉన్నత విద్య చదవాలనే ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో ట్రిపుల్ ఐటీని తీసుకువచ్చి ఎందరో పేద పిల్లలు ఇంజినీరింగ్ విద్యను ఉచితంగా చదువుకునేలా చేశారు. రైతులకు ఉచిత విద్యుత్, ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి అపర భగీరథుడిగా పేరు పొందారు. ఆయన భౌతికంగా దూరమైనా పేదల గుండెల్లో దేవుడిలా నిలిచిపోయారు. ఆయన వర్ధంతిని సోమవారం వాడవాడలా జరుపుకున్నారు. ఆయన విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



సైదాపురం: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



నాయుడుపేట టౌన్ : వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

- వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి
- నివాళులర్పించిన నాయకులు
- పేదలకు అన్నదానం

■ వెంకటగిరి పట్టణంలో పలుచోట్ల నాయకులు వైఎస్సార్ వర్ధంతిని జరుపుకున్నారు. వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ శాతరాసి బాలయ్య వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. త్రిభువని సెంటర్‌లో కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో నేతలు అల్లం సాయి, ఈశ్వర్, సాయి, శ్రీను, రాంబాబు, పార్టీ సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెట్లూరులో కంచి గురుప్రసాద్, కళవలపూడి, చినపరెడ్డిపల్లిలో శ్రీరామ్‌రెడ్డి, రాజారెడ్డి, రమణారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని జరుపుకున్నారు. జేసీఎస్ పట్టణ కన్వీనర్ పులి ప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్లు ఆరిశంకరయ్య, ఆటంబాకం శ్రీనివాసులు, సుబ్బారావు, ఎంఏ నారాయణ, వహిద, రూరల్ జేసీఎస్ కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు, నేతలు సిహెచ్ మురళీ, యస్దాని బాషా, పూజారి శ్రీనివాసులు, రాజారెడ్డి, పేచీరాజ్, రమేష్‌రెడ్డి, హనుమంతు, కల్లు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



సూళ్లూరుపేట బస్టాండ్ సెంటర్‌లో..



సూళ్లూరుపేట రూరల్ : కోటపోలూరులో..



ఓజిలిలో నేతల నివాళి

■ సైదాపురంలో బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. జేసీఎస్ కన్వీనర్ గుంటమడుగు శ్రీనివాసులురాజు, మాజీ సర్పంచ్ రామ్‌గోపాల్‌రెడ్డి, కె.మోహన్‌రావు, మాలకొండారెడ్డి, అబ్బిరాజు, నారాయణరెడ్డి, ఎంపీటీసీలు వెంకటరమణయ్య, పద్మ, సర్పంచులు వరప్రసాద్‌రాజు, శారదమ్మ, ఉపసర్పంచ్ శివ, పెంచలయ్య, మణి తదితరులు పాల్గొన్నారు.

■ రాపూరులో గ్రంథాలయం వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి, వైస్‌ఎంపీపీ పెంచలరెడ్డి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. డాక్టర్ ఖాదర్‌బాషా, కలపాటి మధురెడ్డి, పిచ్చిరెడ్డి, గౌస్‌పీర్, వెంకటసుబ్బయ్య, మురళీమోహన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, వరబాబు, కోటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ కోట క్రాస్ రోడ్డులో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు చిల్లకూరు సాయిప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ మొబీన్, రాధాక్రిష్ణారెడ్డి, ప్రసాద్‌గౌడ్, రాజారాంరెడ్డి, వెంకురెడ్డి, కోటారెడ్డి, నాగూర్ తదితరులు పాల్గొన్నారు. గూడలి, ఊనుగుంటపాళెం, కర్లపూడి, వంజివాక గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు.

■ తడలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఆర్ముగం ఆధ్వర్యంలో బీఎల్‌పాడు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొట్టిపాటి ఓబుల్‌రెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంచి పెట్టారు. నేతలు ఎంపీ కృష్ణారెడ్డి, టి.కోదండం, వాసుమొదలియార్, నాగరాజారెడ్డి, శశికుమార్, రమేష్, రమేష్‌రెడ్డి, హుస్సేన్, జయకుమార్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నందారెడ్డి, ఏజే మురుగన్‌రెడ్డి, శివకుమార్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

■ దొరవారిసత్రంలో వైఎస్సార్ సీపీ మండల నాయకుడు అల్లూరు రాహుల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు రజనీకాంత్, వెంకటయ్య, పోలయ్య, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

■ చిల్లకూరు మండలం తిక్కవరం వద్దనున్న వైఎస్సార్ విగ్రహం వద్ద ఏఎంసీ మాజీ చైర్ పర్సన్ ఓడూరు యమునమ్మ, బాలక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. వల్లిపేడులో వైఎస్సార్ అభిమానులు వైఎస్సార్ వర్ధంతిని జరుపుకున్నారు.

■ చిట్టమూరులో వైస్ ఎంపీపీ బద్దిగ వెంకటరమణయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని జరుపుకున్నారు. చిట్టమూరు జెడ్పీటీసీ చిప్పల వెంకటయ్య, వైఎస్సార్ సీపీ నేతలు దేవారెడ్డి సుధాకరరెడ్డి, రమేష్‌రెడ్డి, ఎస్‌కే మస్తాన్, ఆశ శ్రీనివాసులు, ఆలేటిపాడు సర్పంచ్ మైలాంగం హరినాథ్, చిట్టమూరు ఉప సర్పంచ్ మొగిలి ధనలక్ష్మీ, లోకేష్‌రెడ్డి, అనీల్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, మధు, గోపి, మునెయ్య, మణికుమార్, మల్లికార్జున్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

■ దక్కిలిలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెట్లూరు జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని జరుపుకున్నారు. పీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు, బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. చింతల శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ వేమక్క, ఎంపీటీసీ వెంకటరమణమ్మ, దువ్వూరు రవీంద్రారెడ్డి, పిల్లి నారాయణరెడ్డి, జి.శ్రీనివాసులురెడ్డి, డి.మురళీరెడ్డి, చిరంజీవి, డీపీ యాదవ్, పాదిలి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

■ వాకాడులోని అశోక్ స్తంభం కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొడవలూరు దామోదర్‌రెడ్డి, ఏనుగు సుధాకర్‌నాయుడు, వాటంగారి వెంకటరమణయ్య, దువ్వూరు భాస్కర్‌రెడ్డి, నెల్లూరు పెంచలరెడ్డి, వాకాటి జనార్దన్‌రెడ్డి, గూడూరు సుధాకర్‌రెడ్డి, దువ్వూరు భార్గవ్‌రామ, సురేంద్రరెడ్డి, వేమారెడ్డి రవిశేఖర్‌రెడ్డి, షేక్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

■ సూళ్లూరుపేట బస్టాండ్ సెంటర్, కోటపోలూరులోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అల్లూరు అనీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ, బాలాంజనేయస్వామి ఆలయ చైర్మన్ అయిత శ్రీధర్, కౌన్సిల్ సభ్యులు ఊటి మునీంద్ర, బందిలి మహేశ్వర్, నాయకులు జెట్టి వేణుయాదవ్, అల్లూరు రమేష్‌రెడ్డి, వాకాటి బాబురెడ్డి, పాల మురళీ, సుకుమార్, గాలి మల్లికార్జున్‌రెడ్డి, బద్దెపూడి మోహన్‌రెడ్డి, కర్లపూడి సురేష్‌బాబు, చిలకా యుగంధర్‌యాదవ్, అట్రంబాక దొరబాబురెడ్డి, కృష్ణారెడ్డి, చంద్రారెడ్డి, రమణయ్య, పుల్లారెడ్డి, సందీప్, పురుషోత్తం, మునుస్వామి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

■ పెళ్లకూరులో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దాల సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు నివాళులర్పించారు. పుల్లూరులో పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నగరి నియోజకవర్గం పరిశీలకులు చిందేపల్లి మధుసూదన్‌రెడ్డి వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. పాలచ్చూరు, చెంబేడు, పెన్నేపల్లి, రోసనూరు, శిరసనంబేడు, అనకవోలులో వైఎస్సార్ వర్ధంతిని జరుపుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఒబ్బు వెంకటరత్నం, ఎంపీటీసీ కుమారస్వామి, జేసీఎస్ కన్వీనర్ రఘునాయుడు నాయకులు మోహన్‌రెడ్డి, లింగమనాయుడు, రమణారెడ్డి, మోహన్, కృష్ణయ్య, వెంకటేశ్వరరెడ్డి, చైతన్య, వెంకటయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

■ బాలాయపల్లిలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో మల్లెల వెంకటేశ్వర్లు, గుండబోయిన గోపాల్‌యాదవ్, కోబాకు శ్రీనివాసులురెడ్డి, కాసారం శ్రీరాములు తదితరులు వైఎస్సార్‌కు నివాళులర్పించారు.

■ ఓజిలిలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ హరనాథ్‌రెడ్డి, ఎంపీపీ అరుణారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు బాబురెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకటసుబ్బరాజు, రఘురామరాజు, దామోదర్‌రాజు, సురేష్‌రెడ్డి, ఉచ్చూరు హరనాథ్‌రెడ్డి, ప్రభాకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

■ కలువాయిలో బస్టాండ్ సమీపంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీటీసీ అనీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ దాచూరు పెంచలమ్మ, ఎంపీటీసీ వంటేరు విజయమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు.



తడ : బీఎల్‌పాడు వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



పెళ్లకూరులో..



వాకాడు: వైఎస్సార్ సీపీ నేతల నివాళి



వెంకటగిరి త్రిభువని సెంటర్ వద్ద వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



కలువాయిలో..



వెంకటగిరి పట్టణంలో..



రాపూరులో రోగులకు రొట్టెల పంపిణీ



బాలాయపల్లిలో..

సంక్షేమ ప్రదాత వైఎస్సార్

– ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

గూడూరు రూరల్ : దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డిఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసి సంక్షేమ ప్రదాతగా పేరు పొందారని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తెలిపారు. జనిగేసాహేట్‌పేటలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రమాదాల్లో గాయపడిన వారు, అత్యవసర పరిస్థితిలో ఉన్న వారిని సకాలంలో ఆస్పత్రికి తరలించేందుకు 108 వాహనాలను ఏర్పాటుచేసిన ఘనత వైఎస్సార్‌కు దక్కుతుందన్నారు. అలాగే పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ఆరోగ్యశ్రీని అమలు చేశారని గుర్తు చేశారు. అనేక సంక్షమ పథకాలతో పేదల దేవుడిగా నిలిచిపోయారని వివరించారు. గూడూరు జెడ్పీటీసీ ఊటుకూరు యామిని, ఎంపీపీ బూదూరు గురవయ్య, పార్టీ గూడూరు పట్టణ, రూరల్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్‌రెడ్డి, చిల్లకూరు మాజీ ఎంపీపీ దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ బాబురెడ్డి, 24 సొసైటీ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, నాయకులు కోడూరు మీరారెడ్డి, మెట్టా రాధాక్రిష్ణారెడ్డి, నందవరం సుబ్బారావు, వైఎస్సార్ ట్రస్టు అధ్యక్షుడు బత్తిన విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి వైఎస్.రాజశేఖరరెడ్డి

– సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



నాయుడుపేట టౌన్ : అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య, నాయకులు

నాయుడుపేట టౌన్ : పేదల పక్షపాతి దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. నాయుడుపేటలో వైఎస్సార్ వర్ధంతిని జరుపుకున్నారు. పాత బస్టాండు వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైఎస్సార్ సీపీ మండల మాజీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి తదితరులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంజీవయ్య మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ అనేక సంక్షేమ పథకాలు అమలుచేసి పేదల గుండెల్లో దేవుడిలా నిలిచిపోయారని గుర్తు చేశారు. అనంతరం వందలాది మందికి బిర్యాని పంపిణీ చేశారు. అదేవిధంగా గడియారం సెంటర్ వద్ద వైఎస్సార్ సీపీ బీసీ సెల్ నియోజవర్గ ఇన్‌చార్జి గంధవళ్లి సిద్ధయ్య ఆధ్వర్యంలో దొంతాల రాజశేఖర్ రెడ్డి, భవన నిర్మాణ కార్మికులు వైఎస్సార్‌కు నివాళులర్పించారు. కార్మికులకు అన్నదానం చేశారు. పుదూరు, విన్నమాల, తిమ్మాజికండ్రిగ, మేనకూరు తదితర ప్రాంతాల్లో నాయకులు నివాళులర్పించారు. ఎంపీపీ ధనలక్ష్మీ, రత్నశ్రీ, బైనా మల్లికార్జున రెడ్డి, కటకం జయరామయ్య, ఓట్టురు కిషోర్ యాదవ్, వాకాటి సుధాకర్ రెడ్డి, దారా రవి, మెస్ భాస్కర్ రెడ్డి, పేట చంద్రారెడ్డి, షేక్ రహమతుల్లా, కింగ్స్‌వే జిలానీ పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ఉండాలి

పెళ్లకూరు: తిరుపతికి చెందిన స్విమ్స్, శ్రీబాలాజి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో సోమవారం తాళ్వాయిపాడు సచివాలయ ప్రాంగణం వద్ద ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన పలువురికి వైద్యులు, సిబ్బంది నోరు క్యాన్సర్, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసి సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో స్విమ్స్, శ్రీబాలాజి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, చెంబేడు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రమోహన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ కల్పన, కార్యదర్శి జనార్ధన్ పాల్గొన్నారు.

9 నుంచి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

దొరవారిసత్రం : తిరుపతి స్విమ్స్ ఆధ్వర్యంలో శ్రీబాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ సహకారంతో సోమవారం దొరవారిసత్రం, తొగరాముడి పీహెచ్‌సీల పరిధిలో ఈ నెల 9వ తేదీ నుంచి 30 వరకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేస్తామని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వీ కుమార్ తెలిపారు. 9న పూలతోట, 11న తనియాలి, 13న ఉచ్చూరు, 18న నెలబల్లి, 20న కొత్తపల్లి, 23న పోలిరెడ్డిపాళెం, 25న ఏకొల్లు, 27న వేణుంబాకం, 30న కల్లూరు గ్రామాల్లో పింక్ కలర్ బస్సు ద్వారా మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారం క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా చేస్తామని వెల్లడించారు.

7న ప్రభుత్వ మద్యం షాపుల బంద్



లిక్కర్ డిపో మేనేజర్‌కు వినతి పత్రమిస్తున్న నేతలు

నాయుడుపేట టౌన్ : ప్రభుత్వం తమకు సానుకూలంగా నిర్ణయం తీసుకోని పక్షంలో ఈ నెల 7వ తేదీన ప్రభుత్వ మద్యం షాపులను మూసివేసి బంద్ పాటిస్తామని నాయుడుపేట డివిజన్ నాయకులు సూపర్‌వైజర్లు, సేల్స్‌మెన్లు తెలిపారు. వారు సోమవారం ఓజిలిలో ఉన్న లిక్కర్ డిపో ఇన్‌చార్జి మేనేజర్ నాగమల్లేశ్వరరావును కలిసి ఉద్యమ కార్యాచరణపై వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం మద్యం షాపులను రద్దు చేయాలని నిర్ణయం తీసుకునే పక్షంలో తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమబాట పడతామన్నారు. నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి, గూడూరు, వాకాడు సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ మద్యం దుకాణాల కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కూడా డీఎంను కలిశారు.

లోక కల్యాణం కోసమే మహా నవావరణ హోమం

గూడూరు రూరల్ : లోక కల్యాణం కోసమే నవావరణ హోమం నిర్వహించినట్లు కోట సునీల్ స్వామి తెలిపారు. పట్టణంలోని సీఆర్ రెడ్డి కల్యాణ మండప ఆవరణలో సోమవారం 21 హోమ గుండాలను ఏర్పాటు చేసి 21 మంది రుత్విక్కులు, 54 మంది మాతృమూర్తులతో 700 నవావరణ హోమం చేపట్టారు. సునీల్ స్వామి మాతృమూర్తులతో శక్తిమాల పారాయణం చేసిన అనంతరం మహా పూర్ణాహుతి గావించి తీర్థ ప్రసాదాల వినియోగం చేసి హోమం ముగించామన్నారు.

పేదలకు అన్నదానం

నాయుడుపేట టౌన్ : డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం జనసేన నాయకులు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో జువ్వలపాళెం క్రాస్ రోడ్డు వద్ద అన్నదానం చేశారు. అంతకుముందు మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, జనసేన నాయకుడు అట్లా కృష్ణారావు, ఎస్.విజయభాస్కర్ రెడ్డి, ఉయ్యాల ప్రవీణ్, శిరసనంబేటి చైతన్య కృష్ణారెడ్డి ప్రభుత్వ వైద్యశాల వద్ద మొక్కలు నాటారు. వైద్యశాల సూపరింటెండెంట్ మీజూరు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

గని కార్మికులకు ఉపాధి కల్పించాలని నిరసన



ఆందోళన చేస్తున్న రైతు కూలీ సంఘం నేతలు

సైదాపురం: గని కార్మికులకు వెంటనే ఉపాధి కల్పించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కన్వీనర్ డీపీ పోలయ్య డిమాండ్ చేశారు. ఆయన సోమవారం కూలీలతో కలిసి స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ సైదాపురం మండలంలో ఉన్న మైకా గనుల్లో వేలాది మంది పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. జూన్ 12 నుంచి గనులు, క్వారీలను పూర్తిగా మూసి వేయడంతో పనులు లేక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపా రు. మూడు నెలలుగా పని లేకపోతే కుటుంబాల పోషణ ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. వెంటనే కూలీలకు పనులు కల్పించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నేతలు కె.రమేష్, కె. చెంగల్‌రావు, ఎం.కృష్ణయ్య, ఎం.అంకయ్య, పి.వెంకటయ్య, డి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులను జాబితాలో చేర్చాలని వినతి

చిల్లకూరు : కోస్టల్ కారిడార్ కోసం సేకరించిన భూమి సర్వేలో అర్హులను గుర్తించి జాబితాలో చేర్చాలని తమ్మినపట్నం దళితులు కోరారు. వారు సోమవారం తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కోస్టల్ కారిడార్‌కు సేకరించే భూములను ఇటీవల సర్వే చేసినట్టు తెలిపారు. వేరుశనగ సాగు చేయాలనే ఉద్దేశంతో ఎన్నో ఏళ్లుగా ఉన్న జీడిమామిడి చెట్లను ఇటీవల తొలగించినట్టు తెలిపారు. కొంత మంది సర్వే బృందం సభ్యులు ఆ భూముల్లో సాగు లేదని, బీడు భూములని నమోదు చేశారని పేర్కొన్నారు. దీంతో తమకు ప్రభుత్వం నుంచి పరిహారం అందదని ఆవేదన వ్యక్తం చేశారు. మరో సారి సర్వే చేయించి సాగు చేస్తున్న వారిలో అర్హులకు పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తహసీల్దార్ మాట్లాడుతూ 914 ఎకరాల భూమిని సర్వే చేసి నివేదికలు అందజేసినట్టు తెలిపారు. మరోసారి సర్వే చేసే అవకాశం ఉందని, దీనిపై ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందిన వెంటనే సర్వే చేపడతామని తెలిపారు.